


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




మంచిర్యాల | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శనివారం 12, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 239 | పేజీలు : 8 , వెల.2.00



2 లో..

# పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌లతో..

బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ కీలక భేటీలు..

న్యూఢిల్లీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు

ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి

భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం వచ్చే కీలక దేశాధినేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా కీలక ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్ ప్రారంభం



నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు

కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ

సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం

నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని రాంచందర్‌రావు చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.



కశ్మీరీలను జైలుకు

## పంపాలను కుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..

వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

2



ఉగ్రవాదంపై నిరంతరం

## పోరాడుతున్నాం : ప్రధాని మోదీ

అమెరికాలో 9/11 దాడులు జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఉగ్రబాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. నాటి దాడి తరువాత బాధితుల జీవితాలు శాశ్వతంగా మారిపోయాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక అమాయకులను ఉగ్రవాదం బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి భారత్ కూడా బాధిత దేశమని అన్నారు. ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని చెప్పారు. ఉగ్రవాదం కూడా కొత్త రూపాలను సంతరించుకుంటోందని ప్రధాని మోదీ తెలిపారు.



2

ఇందిరమ్మ రాజ్యం..

## భూరాక్షసుల స్వర్ణయుగం: కేటీఆర్

కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల ఆస్తులు కాంగ్రెస్ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

## రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి.. కేంద్రం ముందుకు రావాలి



2

రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భూములు తీసుకుని, రియల్ ఎస్టేట్ చేస్తే చర్యలు తప్పవు: దానం నాగేందర్



2

అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయిస్తున్న భూముల వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. స్పష్టమైన నిబంధనలు, ఆంక్షలు విధించాలని కోరారు.



ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధినేత..

## ఇరు దేశాల మైత్రి బలపడనుందా.?

2 లో..

# సెప్టెంబర్ 17 నుంచి సేవా సంకల్ప్ అభియాన్ ప్రారంభం

**నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు**

**కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ**

**సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమం**

**నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు 'సేవా సంకల్ప్ అభియాన్' నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని రాంచందర్‌రావు చెప్పారు. ఈ మేరకు సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ప్రయోజనాలను నేరుగా అందిస్తున్నామని ఆయన వివరించారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విస్తరణతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో కీలక స్థానాన్ని సాధించిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని రాంచందర్‌రావు తెలిపారు. ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. అభియాన్‌లో భాగంగా మేరే సప్నో కా భారత్, సేవా కీ కహానీ, సేవా జ్యోతి కలశ్ యాత్ర, సుశాసన్ సేవా సంవాద్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. సేవ, సుశాసనం, ప్రజా సంక్షేమం అనే స్ఫూర్తితో మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యమని రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# పుతిన్, జిన్‌పింగ్, పెజెష్కియాన్‌లతో..

**బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ కీలక భేటీలు..**

**న్యూఢిల్లీకి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్**

**ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు**

**ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి**

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి



భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సు కోసం వచ్చే కీలక దేశాధినేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా కీలక ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో మోదీ భేటీలు అంతర్జాతీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో బ్రిక్స్ సదస్సు జరగనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. బ్రిక్స్ సదస్సుకు ముందు ఆయన ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధనం, అణు విద్యుత్, సాంకేతికత వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో కూడా మోదీ సమావేశం కానున్నారు. ఇరాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ప్రాంతీయ పరిస్థితులు, వాణిజ్యం, కనెక్టివిటీ వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించే అవకాశం ఉంది.. ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం భారత్‌కు రానున్నారు . ప్రధాని మోదీ-జిన్‌పింగ్ భేటీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశం గురించి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా ప్రకటన చేసింది. వాస్తవాధీన రేఖ పరిస్థితి, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఇరు దేశాల సంబంధాల మెరుగుదల వంటి అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# కశ్మీరీలను జైలుకు పంపాలనుకుంటున్నారా.. కాంగ్రెస్‌పై ఒమర్ అబ్దుల్లా ఫైర్..

ఇంటర్నెట్ డెస్క్:

వందేమాతరం పూర్తి గేయం ఆలాపనపై కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. జమ్మూకశ్మీర్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ చేసిన విమర్శలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా స్పందించారు. 'కశ్మీరీలను జైలులో పెట్టాలని కాంగ్రెస్ కోరుకుంటుందా?' అంటూ ప్రశ్నించారు. పూర్తి 'వందేమాతరం' ఆలాపనపై ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనలను పాటించాల్సిందేనని ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. కాగా, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలను గౌరవిస్తూ పాటలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తమ కూటమి భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు సూచించారు. అయితే కాంగ్రెస్ సూచనను పక్కన పెట్టి ఫిల్మ్ ఫెస్టివల్‌లో వందేమాత్రం పూర్తి గేయాన్ని ఆలపించారు. దీనిపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. 'అధికారిక కార్యక్రమాల్లో పూర్తి 'వందేమాతరం'ను ఆలపించడం తప్పనిసరి.. ఈ అంశంపై కాంగ్రెస్‌కు అభ్యంతరం ఉంటే పార్లమెంట్‌లో చట్టం ఏర్పడకుండా అడ్డుకోవాల్సింది. మా పార్టీ పూర్తి 'వందేమాతరం'ను ఎప్పుడూ అధికారికంగా స్వీకరించలేదు. భవిష్యత్తులోనూ స్వీకరించబోదు. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం, నిబంధనలను మాత్రం పాటిస్తాం. జాతీయ గేయాన్ని ఆలపించే సమయంలో గౌరవ సూచకంగా నిలబడకపోతే చట్టపరమైన చర్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. జాతీయ గేయాన్ని అగౌరవపరిచి మేమందరం జైలుకెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటోందా' అని ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు.

# ఉగ్రవాదంపై నిరంతరం పోరాడుతున్నాం: ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్:

అమెరికాలో 9/11 దాడులు జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఉగ్రబాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. నాటి దాడి తరువాత బాధితుల జీవితాలు శాశ్వతంగా మారిపోయాయని అన్నారు. ఉగ్రవాదంపై పోరుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాక అమాయకులను ఉగ్రవాదం బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి భారత్ కూడా బాధిత దేశమని అన్నారు. ఉగ్రవాదంతో భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని చెప్పారు. ఉగ్రవాదం కూడా కొత్త రూపాలను సంతరించుకుంటోందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ మాత్రం చెదరని పట్టుదలతో ఈ పోరులో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ పీడ వదిలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పారు. 2014 నాటి 9/11 స్మారకం సందర్శనకు సంబంధించి ఫొటోలను కూడా ప్రధాని ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 2001



సెప్టెంబర్ 11న అల్ ఖైదా ఉగ్రవాదులు అమెరికాపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. రెండు విమానాలతో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను కూల్చేశారు. పెంటగాన్‌పై కూడా ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడుల్లో 2,977 మంది మరణించారు. ఈ దారుణం జరిగి 25 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో అమెరికా వ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలు జరిగాయి.

# ఇందిరమ్మ రాజ్యం.. భూరాక్షసుల స్వర్ణయుగం: కేటీఆర్

హైదరాబాద్,

కేసీఆర్ పాలనలో ప్రజల సంపద పెరిగితే.. ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యుల ఆస్తులు కాంగ్రెస్ కబంధహస్తాల్లో చిక్కుకున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గాంధీల పాలనలో గజానికో గజదొంగ తయారయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి భూ దోపిడీకి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో16 లక్షల ఎకరాలు మాత్రమే 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో కోటి16 లక్షల ఎకరాలకు చేరుకున్నాయని కేటీఆర్ వెల్లడించారు. భూముల వివాదంతోనే మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్ ఫ్యూచర్ సిటీతో భూదందాకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. కొంగర్ కలాన్‌లోని 100 ఎకరాలపై కూడా సీఎం కన్నుపడిందని ఆయన దుయ్యబట్టారు. ఇవి చాలదన్నట్లు మూసీ సుందరీకరణ పేరు చెప్పి వేలకోట్ల స్కామ్‌కు సీఎం తెరలేపుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి.. కేంద్రం ముందుకు రావాలి: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

రీజినల్ రింగ్ రోడ్డు కు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల కోసం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. డేటా సెంటర్ల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు



వెళుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్లో గూగుల్ ఇంకుబేషన్ హబ్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అక్కడకు కంపెనీలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని జిల్లాల్లో ఐటీ టవర్లను నిర్మించి వదిలేశారని చెప్పారు. అవి చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి కంపెనీలను రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. పెద్దపల్లిలో యాంకర్ పార్టనర్ కోసం వెతుకుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# భూములు తీసుకుని, రియల్ ఎస్టేట్ చేస్తే చర్యలు తప్పవు: దానం నాగేందర్

హైదరాబాద్,

అసెంబ్లీలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైదరాబాద్‌లో కంపెనీలకు కేటాయిస్తున్న భూముల వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని కంపెనీలకు ఇచ్చిన భూములను రియల్ ఎస్టేట్ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారనే అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి పెట్టాలని సూచించారు. కంపెనీలకు భూములు కేటాయించే సమయంలో స్పష్టమైన నిబంధనలు, ఆంక్షలు విధించాలని కోరారు. కేటాయించిన భూములను కంపెనీలు తమ ప్రధాన వ్యాపార కార్యకలాపాలకే వినియోగించేలా పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. మరోవైపు టెక్ మహీంద్రా వంటి దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నప్పటికీ.. నగరంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని దానం నాగేందర్ అన్నారు. ఇలాంటి కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చి కేవలం కాఫీ తాగి వెళ్లిపోయే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, వాటికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. కంపెనీలను ప్రోత్సహించినప్పుడే రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ అంశాలపై ఐటీ శాఖ మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని దానం నాగేందర్ కోరారు.

# ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధినేత.. ఇరు దేశాల మైత్రి బలపడనుందా.?

ఇంటర్నెట్ డెస్క్:

ఏడేళ్ల తరువాత భారత్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాబోతున్నారు. రేపు, ఎల్లుండి (ఆదివారం, సోమవారం) జరగబోయే బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొనబోతున్నారు. 2019లో భారత్-చైనా సరిహద్దుల్లో చోటుచేసుకున్న గల్వాన్ ఘర్షణల అనంతరం చైనా అధినేత భారత్‌కు రావడమిదే తొలిసారి. బ్రిక్స్ సదస్సులో భాగంగా ఇరు దేశాలకు సంబంధించిన ప్రత్యేక చర్చలో ప్రధాని మోదీ, జిన్‌పింగ్ పాల్గొననున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య మైత్రి బలపడనుందని, వాణిజ్య సంబంధాలు మళ్లీ మెరుగవుతాయని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మోదీ, జిన్‌పింగ్ చర్చ పలు కీలక అంశాలపై జరగనుంది. ముఖ్యంగా భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో ఘర్షణలకు ముగింపు చెప్పాలని మోదీ సూచించే అవకాశాలున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. శాంతియుత వాతావరణం ఏర్పాటు దిశగా చర్చ సాగుతుందని విశ్లేషిస్తున్నారు. నిరుడు రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులోనే మోదీ, జిన్‌పింగ్‌ల మధ్య సరిహద్దు వివాదం విషయంలో ఓ కీలక ఒప్పందం జరిగింది. అందులో భాగంగా అక్కడి సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

## వాణిజ్యంపైనే ప్రత్యేక దృష్టి

కాగా.. భారత్ ద్వైపాక్షిక వాణిజ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించింది. రెండు దేశాల మధ్య జరిగే వాణిజ్యంలో అసమానతలు ఉన్నాయని భారత్ భావిస్తోంది. చైనా నుంచి భారీగా దిగుమతులు చేసుకుంటున్న భారత్.. ఎగుమతుల విషయంలో మాత్రం వెనుకబడింది. దీంతో ఈ వాణిజ్య అసమానతలను మోదీ చర్చలో ప్రస్తావించే అవకాశాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చివర్లో ఇరు దేశాల మధ్య రికార్డు స్థాయిలో 151 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరిగింది. అదే సమయంలో భారత్‌లో వాణిజ్య లోటు(వాణిజ్యంలో ఎగుమతుల కన్నా దిగుమతుల సంఖ్య ఎక్కువగా ఉండడం) కూడా రికార్డు స్థాయిలోనే నమోదైంది. గణాంకాల ప్రకారం ఇది 112 బిలియన్ డాలర్ల వరకు ఉంది. అందుకే వాణిజ్య లోటుపై ప్రధాన చర్చ నడుస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## మారుతున్న పరిస్థితులు

ఇటీవలి కాలంలో భారత్-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయి. ఏడాది క్రితమే ఇరు దేశాలకు విమాన సర్వీసులు కూడా ప్రారంభమయ్యాయి. అలాగే చైనా వ్యాపారుల కోసం వీసా ప్రక్రియను భారత్ సులభతరం చేసింది. సుమారు ఆరేళ్ల తరువాత రెండు దేశాల మధ్య సరిహద్దు ట్రేడింగ్ కూడా ప్రారంభమైంది. ఇలా కొంత కాలంగా పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతున్నాయి. దీనికి ఇరు దేశాలూ పరస్పరం సహకరించుకుంటున్నాయి.

అర్జున్ సమాచారం

# బాలుడి మృతదేహం లభ్యం



**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 11::**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ని ముత్యంపేట శివారులో బావిలో పడి తల్లికుమారుడు మృతిచెందిన ఘటనలో చిన్నారికి బాలుడి మృతదేహం లభ్యమైంది. నిన్న తల్లి గుండేటి కవిత(34) మృతదేహం లభ్యం కాగా, చిన్న కుమారుడు శశాంక్(7) ఆచూకీ లభించలేదు. నిన్న ఉదయం నుంచి పోలీసులు, రెవెన్యూ టీమ్ రాత్రంతా బావి వద్దే ఉండి గాలింపు చేపట్టారు. ఈరోజు తెల్లవారుజామున 4.10 గంటలకు బాలుడి మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# జగిత్యాల జిల్లా చలిగల్ విద్యుత్ ఉప కేంద్రం వద్ద రైతుల ఆందోళన



**జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 11::**

ట్రాఫిక్ జామ్ విద్యుత్ లో ఓల్టేజి, కోతలను నిరసిస్తూ.
విద్యుత్ మోటార్లతో ఆందోళన చేపట్టిన అన్నదాతలు.

# ఇందారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన శ్రీపతి బాపురావు.

**-పింఛన్ దరఖాస్తుల పరిశీలన.. ఓటరు జాబితా అభ్యంతరాలపై సమీక్ష**



**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 11. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్ :మండలం ఇందారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు శుక్రవారం సందర్శించారు. గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్, ఉప సర్పంచ్ ఎల్కటూరి శివ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చేయూత పింఛన్ దరఖాస్తులను పరిశీలించి ధ్రువీకరణ చేపట్టారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించారు. గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని, వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుద్ధి చేయాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్కు సూచించారు. గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, స్థానికులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ ఎత్తివేయాలి

**ఎమ్మెల్యే అసెంబ్లీలో తీర్మానం పెట్టాలిభూమచారి నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన జన్నారం స్వర్ణకార శ్రేణులు20వ రోజుకు చేరిన దీక్ష.. ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం**

**జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 11:**

జన్నారం మండలంలో భూమచారి చేపట్టిన రిలే నిరాహార దీక్ష 20వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు జన్నారం మండలం స్వర్ణకార. మండల శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. శుక్రవారం దీక్షా శిబిరాన్ని జన్నారం మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు శ్రీరాములు గంగాధర్ సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవ్వాల్ టైగర్ జోన్ను ఎత్తివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అసెంబ్లీలో తక్షణమే తీర్మానం ప్రవేశపెట్టాలని జన్నారం మండలం స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ డిమాండ్ చేశారు.



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ పోరాటాన్ని మరింత తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో.పోనకల్ ఉపసర్పంచ్ అప్పల జలపాతి. మన్మధ చారి. హరీష్. నవీన్.రాగుల చారి. గణేష్.నరేష్.తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాటలు





## పైడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు 50 బెంచీలు అందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11**

వెల్గటూరు: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగా వెల్గటూరు మండలం పైడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 బెంచీలను ఎంపీ గడ్డం వంశీకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గత 35 ఏళ్లుగా ప్రజాసేవలో కొనసాగుతున్నామని, భవిష్యత్తులోనూ ప్రజలకు ఇదే విధంగా సేవలు అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాలకు 50 బెంచీలు అందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బేగంపేట పోచమ్మ తల్లికి గ్రానైట్, టైల్స్ అందజేత

**పాశం కొమురయ్య, గోవిందుల స్వామి సేవాభావం**

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11 రామగిరి ప్రతినిధి:**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి పాశం కొమురయ్య, గోవిందుల స్వామి గ్రానైట్, టైల్స్‌ను అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ సామగ్రిని విరాళంగా అందించినట్లు వారు



తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11ముత్తారం, రిపోర్టర్:**

ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, గ్రామ కార్యదర్శి రవీందర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి సాధించాలనే ఉద్దేశంతో నిర్వహించిన కుట్టు శిక్షణను మహిళలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి రంగంలో రాణించాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలతో సొంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. మహిళలు కుట్టు మిషన్ కేంద్రాలతో పాటు ఇతర రంగాల్లోనూ ముందుకు సాగేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే వరకు ఇలాంటి ఉపాధి శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపాకల శ్రీకాంత్, శిక్షకులు, మహిళలు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలకు డీజే వద్దు : గోదావరిఖని సీఐ ఇంద్రాసేనారెడ్డి



**పెద్దపల్లి : అర్జున్ సమాచారం డెస్క్ : సెప్టెంబర్ 11:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లు, యజమానులతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఇన్స్పెక్టర్ (సీఐ) ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. మండప నిర్వాహకులు, భక్తులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఉత్సవాల్లో సాధారణ సౌండ్ సిస్టమ్‌లను మాత్రమే వినియోగించాలని, మైక్ సిస్టమ్‌ను రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే ఆపరేటర్లు, యజమానులు మరియు మండప నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీజే ఆపరేటర్లను, యజమానులను బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11 ముత్తారం, రిపోర్టర్:**

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన బంధారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న, రాజు తల్లి బంధారపు లక్ష్మి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రొడ్డ బాపన్న, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్, ఐఎన్‌టీయూసీ నాయకుడు పాల్గొన్నారు.

# దాంపూర్ గ్రామపంచాయతీలో చేయూత పింఛన్ వెరిఫికేషన్ -- ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పింఛన్ పథకంలో భాగంగా దాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పింఛన్ అభ్యర్థుల వివరాల క్షేత్రస్థాయి వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. భీమారం మండల ప్రపరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వీణ స్వయంగా గ్రామంలో పర్యటించి అర్హుల వివరాలను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో తనిఖీ చేశారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, పనులను వేగవంతం చేయాలని అధికారులను, లబ్ధిదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దాంపూర్ గ్రామ సర్పంచ్ చేగొండ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గొల్లవాగు ప్రాజెక్ట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం:

భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11:

భీమారం మండల పరిధిలోని గొల్లవాగు ప్రాజెక్ట్ వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు, ఆచూకీ తెలుసుకునేందుకు విస్తృత చర్యలు చేపడుతున్నారు. ఈ మృతదేహానికి సంబంధించిన వ్యక్తి గురించి ఎలాంటి వివరాలు తెలిసినా, లేదా మృతుడిని గుర్తించిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు లేదా తెలిసిన వారు క్రింది ఫోన్ నంబర్ల ద్వారా అధికారులను సంప్రదించవచ్చు. భీమారం ఎస్సై : ఎ. రాజేందర్ -- 8712656552, జైపూర్ సీఐ : నవీన్ కుమార్ -- 8712656549, మృతుడి ఆచూకీకి సంబంధించి ఏ చిన్న సమాచారం ఉన్నా వెంటనే భీమారం పోలీస్ స్టేషన్‌లో కానీ, పైన పేర్కొన్న ఫోన్ నంబర్లలో కానీ సంప్రదించాలని పోలీసులు కోరారు.



PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి- సీపీ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపల్లి : అర్జున్ సమాచారం డెస్క్ : సెప్టెంబర్ 11:**

ఈ నెల 14వ తేదీ సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించాలనుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలని రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.వినాయక విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం తెలంగాణ పోలీసు పోర్టల్ వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తుదారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం,ఆ ప్రదేశం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు,వారి ఫోన్ నంబర్లు,విగ్రహాన్ని ప్రతిష్ఠించే తేదీ, నిమజ్జనం చేసే తేదీ, సమయం,ప్రదేశం, నిమజ్జనం చేసే ప్రదేశానికి చేరుకునే వాహనం వివరాలను నమోదు చేయాలి. అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా తదితర వివరాలను కూడా పూర్తిగా నమోదు చేయాలని



సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పట్టణాలు,గ్రామాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేయాలని కమిషనర్ సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురైతే సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా కమిషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని తెలిపారు. మండపాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.

## సంపాదకీయం...

# ఇస్రో భవితపై నీలినీడలు?

**రంగంలో సంస్కరణల అనంతరం ప్రైవేటు సంస్థలకు గతంలో ఎన్నడూ లేనంతగా అవకాశాలు లభిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష రంగం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారతదేశం కూడా వాణిజ్యపరమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడంలో తప్పు లేదు. అయితే ఆ ప్రక్రియలో ఇస్రో ప్రాధాన్యం, స్వతంత్ర ప్రతిపత్తి దెబ్బతినకుండా చూడటం అత్యంత కీలకం.**

దశాబ్దాలుగా భారత అంతరిక్ష రంగానికి దిక్సూచిగా నిలిచిన అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)పై తాజాగా తలెత్తిన వివాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇస్రోను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ తొమ్మిది ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ అంశం ఒక్కసారిగా చర్చనీయాంశమైంది. సంస్థ ప్రైవేటీకరణకు ఎలాంటి ప్రతిపాదన లేదని ఇస్రో చైర్మన్ నారాయణన్ స్పష్టం చేసినప్పటికీ ఉద్యోగుల్లో నెలకొన్న సందేహాలకు పూర్తిగా తెరపడలేదు. ఇస్రోను ప్రైవేటీకరిస్తున్నారన్నదే కాదు.. ఇస్రో కార్యకలాపాల్లో ప్రైవేటు రంగం భాగస్వామ్యం క్రమంగా పెరుగుతోందన్నది కూడా ఆందోళన కలిగించే అంశమే. అంతరిక్ష

స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్ వంటి సంస్థలు రాకెట్ల తయారీలో తమ సామర్థ్యాన్ని చాటుతున్నాయి. మొన్న జులైలో స్కైరూట్ రూపొందించిన విక్రమ్–1 ప్రయోగం భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఇక బెలాట్రిక్స్ ఏరోస్పేస్, మానస్తు వంటి సంస్థలు కూడా ప్రొపల్షన్ సహా వివిధ అత్యాధునిక సాంకేతిక రంగాల్లో పనిచేస్తున్నాయి. భారత్‌లో బలమైన ప్రైవేటు అంతరిక్ష పరిశ్రమకు బీజం పడిందనడానికి ఇవే ఉదాహరణలు. ఇక ఇస్రోకు ప్రైవేట్ పరిశ్రమలతో అనుబంధం కొత్తది కాదు. సంస్థకు అవసరమైన విడిభాగాలు, పరికరాలను ప్రైవేటు పరిశ్రమలు చాలాకాలంగా సరఫరా చేస్తున్నాయి. ఇప్పుడు ఆ పరిధి మరింత విస్తరిస్తోంది. ఇస్రో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమలకు బదిలీ చేయడం కూడా ఇందులో భాగమే. చిన్న ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్ఎస్ఎల్వి) తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు ఇస్రో బదిలీ చేయడం ఇందుకు ఉదాహరణ. ఇలాంటి సాంకేతిక బదిలీ ఒప్పందాలు వందకు చేరుకోవడం కూడా గమనార్హం. అయితే ఇక్కడే అసలు ప్రశ్న తలెత్తుతోంది. ఇస్రో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం ప్రైవేటు పరిశ్రమలకు బదిలీ చేయడం ద్వారా దేశానికి మేలు జరుగుతుందా? లేక భవిష్యత్తులో ఇస్రో తన సాంకేతిక సామర్థ్యాలను కోల్పోయే పరిస్థితి వస్తుందా?..

# జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రెసర్స్ డే




**జన్నారం ప్రతినిధి : అర్జున్ సమాచారం సెప్టెంబర్11:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల జన్నారం నందు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం సుస్వాగతం తెలియజేస్తున్నారు.. ప్రెషర్స్ వేడుకలకు సందర్భంగా మంచిర్యాల జిల్లా విద్యాధికారైన ఏ అంజయ్య సారు, సార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదువుకొని కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకోవాలని కోరారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి,సార్ జిల్లా విద్యాధికారి శరత్ కుమార్ సార్ మాట్లాడుతూ జన్నారం కళాశాలలో నేను 8 సంవత్సరాలు పనిచేయడం జరిగింది ఈ కళాశాలలో నేను వచ్చిన సంవత్సరంలోనే స్టేట్ సెకండ్ ర్యాంకు వచ్చింది అప్పుడు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చేతుల మీదగా అవార్డు తీసుకోవడం జరిగింది ప్రియమైన విద్యార్థులారా కళాశాలలో ఉన్నటువంటి అధ్యాపకులు చెప్పిన విషయాలు జాగ్రత్తగా క్రమశిక్షణగా చదువుకొని కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.. లక్షం పేట కళాశాల ప్రిన్సిపాల్ సార్ లక్ష్మణరావు సార్ మాట్లాడుతూ. ప్రియమైన విద్యార్థులారా క్రమశిక్షణ చదువుకుని మంచి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏం.విజిత్ కుమార్.సార్ మాట్లాడుతూ చదువులో వెనుకబడి ఉన్నారు క్రమశిక్షణ చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం జి. బాపూరావు. ఏం. సాయికుమార్. ఏం రవీందర్. వై నాగేశ్వరరావు. సిహెచ్ మోహన్. ఏ దేవేందర్.సిహెచ్ శశికళ మేడం.బి కర్ణాకర్ డి స్వరూప ఎం కుమారస్వామి. ఎన్ శివరాం. సిహెచ్ అభిలాష్ ఎం కొమురయ్య.ఏ అనిత.తదితరులు పాల్గొన్నారు



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట





# భారత్, ఆఫ్ఘనిస్తాన్ సిరీస్ కు వైభవ్



భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. శ్రేయస్ అయ్యర్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా.. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సిరీస్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్ లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. టీమిండియాలో పలు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సంజూ శాంసన్, జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా.. జింబాబ్వే పర్యటనలో ఉన్న రింకూ సింగ్‌ను ఈ మ్యాచ్‌ల నుంచి తొలగించారు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తి ఫిట్‌నెస్ సాధించగా.. జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డిల సెలెక్షన్ వారి ఫిట్‌నెస్ ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఇబ్రహీం జద్రాన్ నాయకత్వం వహిస్తున్నారు. ఇండియాలో ఈ టీ20 సిరీస్ సోనీ స్పోర్ట్స్ నెట్వర్క్ లో ప్రత్యక్షప్రసారం కానుంది. అలాగే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో చూడాలనుకునే అభిమానులు ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ను వీక్షించవచ్చు. ఈ మూడు మ్యాచ్‌లు సాయంత్రం 7:00 గంటలకు ప్రారంభమవుతాయి. భారత క్రికెట్ అభిమానులు ఈ సిరీస్‌లో ఉత్కంఠభరితమైన పోటీలను ఆశించవచ్చు. వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు .

టీమిండియా జట్టు : శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డిలి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా .

ఆఫ్ఘనిస్థాన్ జట్టు: ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), నూర్ రెహ్మాన్ (వికెట్ కీపర్), సెడిఖుల్లా అటల్, దర్విష్ రసూలీ, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, గుల్బాదిన్ నాయబ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, నంగియలై ఖరోటి, నూర్ అహ్మద్, ముజీబుర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫరూకీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, నవీన్–ఉల్–హక్

భారత్– ఆఫ్ఘనిస్తాన్ టీ20 సిరీస్ పూర్తి షెడ్యూల్ మొదటి టీ20 – సెప్టెంబర్ 13, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) రెండో టీ20 – సెప్టెంబర్ 15, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ) మూడో టీ20ఐ – సెప్టెంబర్ 17, 2026, అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ)

# బెంగళూరుకు హార్దిక్ పాండ్యా!?

భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను తన శాశ్వత శిక్షణా కేంద్రంగా మార్చుకుంటూ బెంగళూరుకు తరలివెళ్లాడు. దీంతో బీసీసీఐ అత్యాధునిక శిక్షణా కేంద్రాన్ని శాశ్వత ప్రాక్టీస్ బేస్‌గా ఎంచుకున్న మొదటి భారత క్రికెటర్‌గా హార్దిక్ నిలవనున్నాడు. సాంప్రదాయకంగా భారత కేంద్ర ఒప్పంద ఆటగాళ్లు ప్రధానంగా గాయాల పునరావాసం, ఫిట్‌నెస్ మూల్యాంకనాలు లేదా జాతీయ జట్టు శిబిరాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శిస్తారు. పాండ్యా నిర్ణయం ఆ పద్ధతికి ఒక ముఖ్యమైన విచలనాన్ని సూచిస్తుంది. ఈ ఆల్‌రౌండర్ అంతర్జాతీయ, ఐపీఎల్ లేదా దేశీయ విధుల్లో లేనప్పుడల్లా అక్కడ శిక్షణ తీసుకోవాలని యోచిస్తున్నాడు. పాండ్యా స్వస్థలం గుజరాత్‌లోని బరోడా అయినప్పటికీ, అతను గత దశాబ్దంలో ఎక్కువ భాగం ముంబైలోనే గడిపాడు. అక్కడ అతను ప్రధానంగా ఘన్సోలిలోని ముంబై ఇండియన్స్ హై–పెర్ఫార్మెన్స్ ఫెసిలిటీలో శిక్షణ పొందాడు. 32 ఏళ్ల అతను ప్రస్తుతం క్వాడ్రిసెప్స్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. గాయం కారణంగా అతను యూకేలో జరుగుతున్న భారత వైట్–బాల్ పర్యటనకు దూరమయ్యాడు. 6 నెలలుగా తన పునరావాసం, శిక్షణా కార్యక్రమంలో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గణనీయమైన సమయాన్ని గడిపాడు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# కొండల్ రెడ్డికి అక్రమకేటాయింపులు

### నిబంధనలకు విరుద్ధంగా భూముల కేటాయింపు
### 200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని ఇచ్చారు
### ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించాం
### ప్రశ్నించినందుకే ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు
### బినామీ కంపెనీల లబ్ధికోసమే సిఎం పనిచేస్తున్నారు
### 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్'తో అక్రమ ఒప్పందాలు
### ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో అంత దోపిడీ
### సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి
### వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోన్న ప్రభుత్వం
### నిజాయతీ ఉంటే వెంటనే కేంద్రం స్పందించాలి
### సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు వెలికితీయాలి
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
### రేవంత్ రెడ్డికి సొంత ఊరి నుంచే కౌంట్‌డౌన్ షురూ
### ఫ్యూచర్ సిటీలో కొండల్ రెడ్డి భూముల పరిశీలన
### ఫ్యూచర్ సిటీ భూముల వద్ద తీవ్ర ఉద్రిక్తత..
### కేటీఆర్, హరీశ్ రావు ఆధ్వర్యంలో భారీ నిరసన!

హైదరాబాద్,

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. టెస్సరాక్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించిన భూములను పరిశీలించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం క్షేత్రస్థాయికి చేరుకుంది. కొండల్ రెడ్డికి అనుకూలంగా ప్రభుత్వం ఈ భూములను కట్టబెట్టిందని ప్రధానంగా ఆరోపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, వివాదాస్పద భూములను స్వయంగా పరిశీలించేందుకు తుక్కుగూడ పరిసర ప్రాంతాలకు భారీ కాన్వాయ్‌తో చేరుకోవడంతో ఒక్కసారిగా అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిశీలన పర్యటనలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. చేతుల్లో ప్లకార్డులు, భారీ బ్యానర్లు పట్టుకుని నేతలు ఆందోళన నిర్వహించారు. ప్రజాధనంతో ముడిపడి ఉన్న విలువైన ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సంఘటనా స్థలంలో నిరసన చేపట్టారు. ఈ భూముల అంశం అసెంబ్లీలోనూ తీవ్ర గందరగోళానికి దారితీసింది. సభలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంలో భాగంగా పోడియం వద్దకు దూసుకెళ్లిన బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను ఖండిస్తూ పోడియం వద్ద పేపర్లు చింపి పైకి ఎగురవేయడంతో సభలో గందరగోళం తలెత్తింది. సభ్యుల ఆందోళన అదుపు తప్పడంతో స్పీకర్/చైర్మన్ జోక్యం చేసుకుని, సభా మర్యాదలను కాపాడేందుకు మార్షల్స్‌ను రంగంలోకి దించాలని ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీలో నిరసనల అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేటీఆర్, హరీశ్ రావు నేతృత్వంలోని ఎమ్మెల్యేలు తుక్కుగూడలోని టెస్సరాక్ట్ సైట్‌కు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భూకేటాయింపులపై పూర్తిస్థాయి వాస్తవాలను ప్రజల ముందుకు తెస్తామని, ఈ అంశంపై న్యాయపరమైన, ప్రజా పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. నాయకుల రాకతో స్థానిక పరిసరాల్లో భారీగా మోహరించిన పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎవరైనా కేవలం లక్ష రూపాయలతో స్టార్టప్ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వందల కోట్ల విలువైన భూములు ఇస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన్' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు. నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలకు మొండిచేయి చూపించిన కాంగ్రెస్, సీఎం సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి, వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోందని దుయ్యబట్టారు. ఈ భారీ భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే తక్షణమే ప్రవర్తన, పత్రాలపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి సమీపంలోనే రైతులు కరెంట్ కోసం రోడ్డెక్కడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమనిమాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి సమీపంలోని శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు మెరుపు ధర్నాకు దిగడం, ట్రాక్టర్లతో రాస్తారోకో చేయడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతూ రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతులు రోడ్డెక్కారు.. కానీ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు 24 గంటల కరెంట్ హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు 6--8 గంటల విద్యుత్ కూడా సరఫరా చేయకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, వారి గోడును పట్టించుకోకుండా చోద్యం చూడడం విడ్డూరమని తెలిపారు. ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కూతవేటు దూరంలోనే రైతులు కరెంట్ కోసం జాతీయ రహదారిపైకి రావాల్సి పరిస్థితిని వస్తే దాన్ని 'ప్రజా పాలన' అంటారా? అని నిలదీశారు. సొంత ఇలాకాలోని రైతుల సమస్యలే పరిష్కరించలేని సీఎం , తెలంగాణలోని లక్షలాది మంది రైతుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు? ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన 'మార్పు' . రైతుల ఆక్రందన రేవంత్ రెడ్డికి వినిపించడం లేదా ? ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మొద్దునిద్ర వీడి రైతుల పొలాలకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# నిజ జీవితంలో విజయ్ హీరో కాదు, విలన్

### టీటీవీ దినకరన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై,

తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌పై ఏఎంఎంకే చీఫ్ టీటీవీ దినకరన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాల్లోనే విజయ్ హీరో అని, నిజ జీవితంలో మాత్రం ఆయనో ఒక పెద్ద విలన్ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో విజయ్ చేసిన ఒక సైగపై వివాదం చెలరేగిన నేపథ్యంలో దినకరన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తమిళనాడు అసెంబ్లీలో విజయ్ చేసిన ఒక సైగ, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌ను అపహాస్యం చేసేలా ఉందన్న విమర్శలతో రాజకీయ దుమారం రేగింది. 1976 ఎమర్జెన్సీ కాలంలో జైలులో పోలీసుల దాడి కారణంగా స్టాలిన్ దవడ ఎముక విరిగింది. విజయ్ చేసిన సైగ ఆ విషయాన్ని ఎగతాళి చేసేలా ఉందని డీఎంకే నేతలు మండిపడ్డారు. అయితే, ఆ సైగ యాదృచ్ఛికంగా జరిగిందే తప్ప ఉద్దేశపూర్వకం కాదని విజయ్ వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ఈ వివాదం సద్దుమణగలేదు. స్వయంగా స్టాలిన్ కూడా ఈ అంశంపై స్పందిస్తూ, జైలులో తాను అనుభవించిన చిత్రహింసలను గుర్తుచేసుకున్నారు. తమిళనాడు రాజకీయ చరిత్రను చదువుకోవాలని విజయ్‌కు హితవు పలికారు. ఈ వివాదంపై దినకరన్ మరింత ఘాటుగా స్పందించారు. "విజయ్ ఒక స్వార్థపరుడు, తన స్వలాభం కోసం ఎవరినైనా బలి ఇచ్చే మనస్తత్వం ఉన్న వ్యక్తి. ఆయన మాట తీరు, బాడీ లాంగ్వేజ్ చూస్తుంటేనే ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థమవుతోంది" అని దినకరన్ తీవ్రంగా ఆరోపించారు.

# ఆర్టీసీ బస్సు బీభత్సం..

### పెట్రోల్ బంకులోకి దూసుకెళ్లిన బస్సు
### ఘటనలో రెండు కార్లు, ఆటో ధ్వంసం

హైదరాబాద్,

హైదరాబాద్ శివారులో ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి పెట్రోల్ బంకులోకి దూసుకెళ్లిన ఘటన కలకలం రేపింది. అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని బాటసింగారం వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న బైక్‌ను తప్పించేందుకు ప్రయత్నించిన సమయంలో ఆర్టీసీ అద్దె బస్సు నియంత్రణ కోల్పోయినట్లు సమాచారం. ఆ తర్వాత రోడ్డు పక్కనే ఉన్న పెట్రోల్ బంకులోకి దూసుకెళ్లిన బస్సు అక్కడ నిలిపి ఉన్న వాహనాలను ఢీకొట్టింది. బస్సు బంకులోకి వెళ్లే క్రమంలో రెండు కార్లు, ఓ ఆటోను ఢీకొట్టింది. అంతేకాకుండా డీజిల్ పంపునకు కూడా బస్సు ఢీకొనడంతో బంకు పరిసరాల్లో ఒక్కసారిగా భయానక పరిస్థితి నెలకొంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో పెట్రోల్ బంకు వద్ద పెద్దగా జనసంచారం లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ అదృష్టవశాత్తూ పెను ముప్పు తప్పింది.బస్సు అదుపుతప్పి బంకులోకి దూసుకెళ్లిన మొత్తం ఘటన అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డైంది. ప్రస్తుతం ఈ దృశ్యాలు బయటకు రావడంతో ప్రమాదం ఎలా జరిగిందనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. బైక్‌ను తప్పించబోయే సమయంలోనే బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్నది ఇంకా పూర్తిగా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. బస్సు డ్రైవర్ పరిస్థితి, ప్రమాద సమయంలో వాహనం వేగం, ఇతర సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో విచారణ చేస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిధిలో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. దుర్గాపురం స్టేజ్ సమీపంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళు న్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల క్యాబిన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

# మంత్రాల నెపంతో మహిళ దారుణ హత్య..

హైదరాబాద్,

మంత్రాలు చేస్తున్నారనే అనుమానం ఓ మహిళ ప్రాణాలను బలిగొన్న విషాద ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన సింగతి లక్ష్మి (42)ను ఆమె మరిది అర్ధరాత్రి సమయంలో దారుణంగా నరికి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. తాజాగా ఈ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. గ్రామంలో అందరూ నిద్రిస్తున్న సమయంలో లక్ష్మిపై దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. మంత్రాలు చేస్తున్నారనే అనుమానంతోనే ఆమెను హత్య చేసినట్లు దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ దారుణంతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, మంత్రాలపై ఉన్న అనుమానం, నిందితుల పాత్ర వంటి అంశాలపై ఆరా తీశారు. దర్యాప్తులో ఇద్దరిని నిందితులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి కేసుకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించినట్లు భావిస్తున్న ఒక గొడ్డలితో పాటు సెల్‌ఫోన్, మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వస్తువులను కేసు దర్యాప్తులో కీలక ఆధారాలుగా పరిగణిస్తున్నారు. హత్య వెనుక మరేదైనా కారణం ఉందా? మంత్రాలపై ఉన్న అనుమానమే అసలు కారణమా? అనే కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మూఢనమ్మకాల కారణంగా ఓ మహిళ ప్రాణాలు కోల్పోవడం నెల్కి వెంకటాపూర్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది. 42 ఏళ్ల లక్ష్మి దారుణ హత్యకు గురికావడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. తాజాగా ఇద్దరు నిందితుల అరెస్టుతో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు.

# నూతన శకంలోకి లైఫ్ సైన్సెస్

### పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా అడుగులు
### 2,000కు పైగా కంపెనీలతో ఎకోసిస్టమ్
### వ్యాక్సిన్ల తయారీలో గ్లోబల్ లీడర్‌గా హైదరాబాద్
### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు
### లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల్లో నూతనాధ్యాయం
### ఎంఎస్‌డీ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఈ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌డీ డిజిటల్ హ్యూమన్ హెల్త్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ నారాయణ్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రితేష్ శ్రీవాస్తవ, తెలంగాణ ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈవో సర్వేశ్ సింగ్‌తో పాటు సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగం పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా నూతన శకంలోకి అడుగుపెట్టిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో 2,000కు పైగా కంపెనీలతో సంపూర్ణమైన లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్ ఉందని, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందని తెలిపారు. అంతేకాకుండా అమెరికా వెలుపల అత్యధిక యూఎస్ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన సంస్థలు హైదరాబాద్‌లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం కేవలం ఔషధ తయారీకే పరిమితం కాకుండా అధునాతన ఆర్ అండ్ డీ), గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాల దిశగా దూసుకుపోతోందని చెప్పారు. గత రెండేళ్ల కాలంలో ఆమ్‌జెన్, ఎలీ లిల్లీ, బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్, సనోఫీ, అలైన్ టెక్నాలజీ, జోయెటిస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేశాయని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30' ద్వారా డ్రగ్ డిస్కవరీ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, క్లినికల్ రీసెర్చ్ మరియు అత్యాధునిక టెక్నాలజీల అనుసంధానానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.

# 90 ఎంఎల్ వేసుకుని ఆ ఫేక్ అకౌంట్ సృష్టించారా?

### 'సంధ్యా రావు' అనే ఫేక్ ఐడీని కాంగ్రెస్ సృష్టించింది
### రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం

హైదరాబాద్,

శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'సంధ్యా రావు' అనే ఎక్స్ ఐడీ చేసిన ట్వీట్ ను ప్రదర్శించడంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీలో ఒక నకిలీ ఖాతా ఆధారంగా సీఎం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, అసలు ఏ రాజకీయ పార్టీకైనా 'అంతర్జాతీయ కార్యదర్శి' అనే పదవి ఉంటుందా అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీకి కూడా అంతర్జాతీయ కార్యదర్శి అనే పదవి ఉండదని... సీపీఐ, సీపీఎం, బీజేపీ, కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ ఏ పార్టీ చూసుకున్నా ఇలాంటి హోదా ఉండదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. అలాంటిది 'సంధ్యా రావు' అనే పేరుతో బీఆర్ఎస్ అంతర్జాతీయ కార్యదర్శి అని రేవంత్ రెడ్డే కొత్త పదవిని సృష్టించారని దుయ్యబట్టారు. ఫేక్ ఐడీ పోస్టులను సృష్టించేటప్పుడు కాంగ్రెస్ నేతలు లేదా సీఎం ఏమైనా '90ఎంఎల్' వేసుకుని ఉన్నారా? అని ఘాటుగా ప్రశ్నించారు. ఈ డ్రామా వెనుక ఉన్న అసలు సూత్రధారి రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. కాంగ్రెస్ ఐటీ సెల్ ద్వారానే 'సంధ్యా రావు' అనే ఫేక్ ఐడీని సృష్టించి, దాంతో తప్పుడు పోస్టులు పెట్టించి, ఆపై అదే అంశంపై రేవంత్ రెడ్డే స్వయంగా సిట్ విచారణకు ఆదేశించడం విచిత్రంగా ఉందని ధ్వజమెత్తారు.

# గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా వ్యతిరేకం కాదు

### సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు నమ్మొద్దు
### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,

హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయో డైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు. నగరంలోని మిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వనరులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తులు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా భాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు.

# అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు

హైదరాబాద్, ~

: కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు పనితీరుపై బీజేపీ శాసనసభ్యులు పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేసే నాయకుడిని, వారి నిబద్ధతను గుర్తించి మెచ్చుకోవడంలో తప్పులేదని వారు స్పష్టం చేశారు. "మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా మేము కూడా ఇంతటి ఓపిక, జవాబుదారీతనం ఉన్న మంత్రిని గతంలో చూడలేదు" అని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ పార్టీ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తోంది

### ఫేక్ సోషల్ మీడియా ద్వారా మాపై దాడిచేస్తోంది
### ఫేక్ వార్తను అసెంబ్లీలో రేవంత్ ప్రస్తావిస్తున్నారు
### సభకు, ప్రజలకు సిఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి
### సిఎంపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తాం
### నీళ్లు ఉండి మోటార్లు నడపడం చాతకాని సిఎం
### ఇలాంటి ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నా..
### రేవంత్ రెడ్డి మార్షల్స్‌తో మమ్మల్ని ఎత్తడం కాదు..
### మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఎత్తు రేవంత్
### బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

హైదరాబాద్,

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ఫేక్ అకౌంట్లను సృష్టించి ప్రతిపక్షాలపై అత్యంత దుర్మార్గమైన దాడికి పాల్పడుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులే స్వయంగా నిర్వహిస్తున్న ఒక ఫేక్ అకౌంట్‌లోని పోస్టులను పట్టుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం కన్నా దౌర్భాగ్య పరిస్థితి మరొకటి లేదని ఎద్దేవా చేశారు. తాజాగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న 'సంధ్యా రావు' అనే ఫేక్ అకౌంట్ వెనుక కాంగ్రెస్ పార్టీ హ్యాండ్లర్లే ఉన్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఆ నకిలీ ఖాతాలో చేసిన వ్యాఖ్యల ఆధారంగా ముఖ్యమంత్రి శాసనసభను తప్పుదోవ పట్టించారని, దీనికి బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి వెంటనే సభకు, ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు ఫేక్ అకౌంట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, దాని వెనుక ఉన్న ముఠాను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన అంశంపై ముఖ్యమంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తామని... అలాగే ఈ పరువు నష్టం, నకిలీ ఖాతాల వ్యవహారంపై పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి మార్షల్స్‌తో మమ్మల్ని ఎత్తడం కాదు.. మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఎత్తు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అదే మహబూబ్ నగర్ జిల్లాలో భీమా ప్రాజెక్టులో 3 మోటార్లు ఉంటే ఒక్క మోటార్ మాత్రమే నడుపుతున్నారు. నికర జలాల కేటాయింపులున్న ప్రాజెక్ట్ భీమా. కానీ ఏ జలాల కేటాయింపులు లేని, బేసిన్ లేని వెలిగొండకి మాత్రం చంద్రబాబు నీళ్లు తీసుకుపోతడు.. బేసిన్లు ఉన్న నికర జలాల కేటాయింపులు ఉన్న అన్ని అనుమతులున్న భీమా మోటార్లు ఎందుకు నడపడం లేదు రేవంత్ రెడ్డి.. ఇదేనా నీకు పాలమూరు మీద ఉన్న ప్రేమ అని హరీశ్ రావు అడిగారు.కరువు పీడిత ప్రాంతం నడిగడ్డ, గద్వాల, అలంపూర్ ప్రాంతానికి నీళ్లిచ్చే నెట్టంపాడులో 4 మోటార్లు ఉంటే ఒకటే నడుపుతున్నారన్నారు హరీశ్ రావు . కోయిల్ సాగర్‌లో 3 మోటార్లు ఉంటే ఒక్కటే నడుపుతున్నారు. రెండు మోటార్లు నడిపితేనే కోయిల్ సాగర్ నిండడానికి 3 నెలలు పడుతుంది.. ఇప్పుడు నువ్వు ఒక్కటే మోటార్ నడిపితే అది నిండడానికి 6 నెలలు పడుతుంది. 6 నెలల వరకు జూరాల ప్రాజెక్టులో నీళ్లు ఉంటాయా..? కోయిల్ సాగర్ నిండుతదా అని ప్రశ్నించారు. నీళ్లు ఉండి మోటార్లు నడపలేని చాతకాని ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నానన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు 2014-15 నుండి 2023-24 వరకు ప్రతి సంవత్సరం వచ్చిన కృష్ణ నది నీళ్లలో 45 శాతం నుండి 30 శాతం ఎత్తామని.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25లో 28.49 శాతం నీళ్లు ఎత్తారు, 2025-26లో 25 శాతం మాత్రమే ఎత్తారని హరీశ్ రావు తెలిపారు. దీన్ని బట్టి ఎవరు తెలంగాణ ప్రయోజనాలు కాపాడారో అర్థం కావడం లేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణ జలాల్లో అతి తక్కువ సాగు నీరు వాడుకున్నది ఈ మూడు సంవత్సరాలలోనేనన్నారు.

# రామగుండం అభివృద్ధికి కేంద్రంపై ఒత్తిడి

## రామగుండంలో భారీ పరిశ్రమ ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి



**గోదావరిఖనిఅర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 11.**

ఈరోజు అసెంబ్లీలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిపై రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడారు. పెద్దపల్లి జిల్లాలో ఐటీ సెంటర్ ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఐటీ సెంటర్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నానని అన్నారు.రామగుండం ప్రాంతానికి ఉన్న అపారమైన వనరులను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జెన్‌కోకు సంబంధించిన భూములతో పాటు రైతులకు సంబంధించిన భూములను కలుపుకుని సుమారు 1,800 ఎకరాల భూమిని సేకరించినప్పటికీ, అక్కడ పరిశ్రమ ఏర్పాటు కాలేదని ఆయన పేర్కొన్నారు.రామగుండం ప్రాంతంలో ఎల్లంపల్లి నీరు, విద్యుత్, ఎన్‌టీపీసీ, బొగ్గు వంటి వనరులు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంతంలో ఉండటం రామగుండం ప్రత్యేకత అని ఎమ్మెల్యే తెలిపారు. అందువల్ల రామగుండంలో పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా రామగుండంలో 1ఐ800 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.గతంలో రామగుండం ప్రాంతం "మాంచెస్టర్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన పారిశ్రామిక ప్రాంతమని, తిరిగి రామగుండాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి పూర్వ వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.

## ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11రామగుండం, డెస్క్:**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ రామగుండం ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమారస్వామి తదితరులు ఎంపీకి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.అనంతరం ఎన్టీపీసీలో ఐఎన్‌టీయూసీ నాయకుడు బాబర్ సలీం పాషా నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ వంశీకృష్ణ మాట్లాడారు. రామగుండం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాకా వెంకటస్వామి కాలం నుంచి తమ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతున్నాయని తెలిపారు.విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత ఉన్నతాధికారులతో పాటు గురుదీప్ సింగ్‌ను కలిసి సమస్యలను వివరించినట్లు చెప్పారు. స్థానిక కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోకపోతే ప్రజలు, కార్మికుల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దళితుల పట్ల అనుసరిస్తున్న





విధానాలను ఎంపీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతున్నా బీజేపీ నాయకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అయోధ్య నిధుల దుర్వినియోగం అంశంపై బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయ కార్యక్రమాల పేరుతో డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు.

**రామగుండం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రామగుండం ప్రాంత ప్రజల చిరకాల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో నిరంతరం ప్రయత్నిస్తున్నామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం కేంద్ర మంత్రులతో చర్చలు జరుపుతున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యమన్నారు రామగుండం ప్రాంతానికి అవసరమైన రైల్వే సౌకర్యాల కోసం రైల్వే ఉన్నతాధికారులను కలిసి ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తున్నామని చెప్పారు. రామగుండం విమానాశ్రయం ఏర్పాటు కోసం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నామని వెల్లడించారు.రామగుండాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు స్థానిక యువత, కార్మికులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని ఎంపీ తెలిపారు. ప్రజలు, కార్మికుల సమస్యలు తన దృష్టికి వచ్చిన ప్రతిసారీ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను కలుస్తూ, అవసరమైతే కేంద్ర స్థాయిలోనూ పోరాడుతానని స్పష్టం చేశారు.

## ఆచలాపూర్‌లో ఘనంగా బడగ పండుగ




**తాండూర్:అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 11.**

తాండూర్ మండలంలోని ఆచలాపూర్ కొమ్ముగూడెం గ్రామంలో నేతకాని కులస్తుల ఆధ్వర్యంలో బడగ పండుగను శుక్రవారం సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పొలాల అమావాస్య పండుగకు కొనసాగింపుగా నిర్వహించే ఈ వేడుకల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు.పొలాల అమావాస్య రోజున నేతకాని కులస్తులు ఉపవాస దీక్షలు చేపట్టి, సంప్రదాయ పిండి వంటలు తయారు చేశారు. పెద్దలకు కొత్త బట్టలు పెట్టి గౌరవించారు. అనంతరం బంకమట్టితో ఎడ్ల ప్రతిమలను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించారు. ఈ విధంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.అనంతరం పొలాల అమావాస్య రోజున తయారు చేసిన మట్టి ఎడ్లను గంపల్లో ఉంచి బడగ పండుగ రోజున ప్రత్యేకంగా అలంకరించారు. కొత్త బట్టలు ధరించి, పిండి వంటలను వెంట తీసుకుని చిన్నా పెద్దా అనే తేడా లేకుండా గ్రామస్థులంతా ఒక్కటై డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ మట్టి ఎడ్లతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం స్థానిక చెరువుల్లో మట్టి ఎడ్లను నిమజ్జనం చేసి పండుగను ఆనందంగా ముగించారు.బడగ పండుగ నేతకాని కులస్తులకు అత్యంత ముఖ్యమైన పండుగ అని గ్రామస్థులు తెలిపారు. ఏ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ ప్రతి సంవత్సరం తమ సొంత గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో పూజిస్తామని తెలిపారు. ముందుగా పొలాల అమావాస్యను ఉపవాస దీక్షలతో నిర్వహించి, మరుసటి రోజు బడగ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారమని గ్రామస్థులు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు ఉత్సాహభరితమైన సందడి నెలకొంది.

## ఉపాధ్యాయుల కృషితోనే విద్యారంగంలో జిల్లా ముందంజ. -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 11. (స్టాఫ్ రిపోర్టర్)**
**మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాలజిల్లా:సెప్టెంబర్112026:ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ లతో కలిసి హాజరై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెరగడంలో ఉపాధ్యాయుల కృషి కీలకమని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులలో నమ్మకం పెంపొందించేందుకు ఉపాధ్యాయుల అంకితభావం ప్రధాన కారణమని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థుల నమోదును మరింత పెంచడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, బోధనలో నాణ్యతను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్‌ను పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయ వృత్తిలో కీలకమైన బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ అదే లక్షణాలను విద్యార్థులలో పెంపొందించాలని, విభిన్న బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. సాంకేతికత ఆధారంగా ప్రతి ఒక్కరికీ నేర్చుకునే అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, వసతి తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో అవసరమైన మౌలిక



వసతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై శిక్షణ అందించామని, ఎప్పటికప్పుడు నూతన విద్యా విధానాలను, సాంకేతికతను నేర్చుకుంటూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి విమర్శలు వచ్చినా వాటిని నిర్మాణాత్మకంగా స్వీకరించి విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడేలా పని చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యార్థుల నమోదు, ఉత్తీర్ణతలో ముందు వరుసలో ఉండటం ఉపాధ్యాయ వర్గానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనలో, పాఠశాలల అభివృద్ధిలో తమ వంతు పాత్ర, అనుభవాలను వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 27 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎన్రోల్మెంట్ సాధించిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవార్డులు, ఎన్.ఎం.ఎం.ఎస్. ద్వారా అధిక సంఖ్యలో స్కాలర్‌షిప్‌లు సాధించిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎస్.ఎస్.సి. ఎన్రోల్మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అనంతరం జిల్లా కలెక్టర్‌ను అధికారులు, ఉపాధ్యాయులు



సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కూలీలకు పనుల కొరకు గ్రామసభ.

**కమాన్ పూర్.అర్జున్ సమాచారం డెస్క్ సెప్టెంబర్ 11.**

మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలో విబిజీరామ్ జి లో పేర్లు నమోదు చేసుకున్న జాబు కార్డు కలిగిన కూలీల కుటుంబాలకు 125 రోజుల పని కల్పించేందుకు గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సాదినేని ప్రియాంక, ఏపీవో లావణ్య తెలిపారు. ఈ గ్రామసభలు ఈనెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో కొనసాగడం జరుగుతుందని పేర్కొన్నారు. 2027-28, సంవత్సరముకు గాను ప్రణాళిక బృందాలు పర్యటిస్తారు. ఈనెల 15 మరియు 16వ తేదీల్లో కమాన్ పూర్, 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు గుండారం, గొల్లపల్లి, పెంచికలపేట్ పీరా పల్లి, 21వ తేదీ నుండి 22వ తేదీ వరకు జూలపల్లి, రొంపి కుంట, అలాగే 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు నాగారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో పంచాయతీరాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, అటవీ శాఖ, ఇరిగేషన్, మత్స్యశాఖ, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ ల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు . ఆయా గ్రామాల్లో కార్యదర్శులు గ్రామసభల కొరకు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఇందులో మూడు టీంలు ఉంటాయని ఒకటవ టీం ఎంపీడీవో మరియు టెక్నికల్ అసిస్టెంట్, రెండవ టీం ఏపీవో, మూడవ టీం ఈ సి లో పాల్గొంటారని పేర్కొన్నారు.



## జోనల్ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### శశాంక్‌కు మూడు పతకాలు.. జిల్లా స్థాయి పోటీలకు హర్షిత్ ఎంపిక

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11 / ముత్తారం. రిపోర్టర్**

ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్



స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు మంథనిలో నిర్వహించిన జోనల్ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న శశాంక్ 100 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, 200 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించి విశేష ప్రతిభ కనబరిచాడని తెలిపారు. మరో విద్యార్థి ఎం. హర్షిత్ 200 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానం సాధించి జిల్లా స్థాయిలో జరగనున్న క్రీడా పోటీలకు ఎంపికయ్యాడని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం పట్ల ఎంఈఓ హరిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు, మండల పీడీలు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ, నిరంతర సాధనతో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ బోధన అందించడమే ప్రభుత్వ ధ్యేయం.. విద్యార్థులు సంకల్ప బలం తో ముందుకు సాగిపోవాలి

### -రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని. అర్జున్ సమాచారం డెస్క్ సెప్టెంబర్ 11.**

గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల కొరకు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత (ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్) కార్యక్రమానికి రామగుండం నగర ప్రథమ పౌరులైన మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సంకల్ప బలం తో చదువుకుంటూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి విద్యార్థులతో పోటీ పడాలని మేయర్ మహంకాళి స్వామి అభిలషించారు. భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్ కోసం పని చెయ్యాలనే సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కాబట్టి దేశ భవిష్యత్ తరగతి గదిలోనే తీర్చబడాలనే ఆశయంతోనే అధ్యాపకులు, నాయకులు అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. విశ్వవిద్యాల స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల విజయాలను, ప్రతిభను నగర పౌరులకు తెలిసే విధంగా నగర కూడలి దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమం తదుపరి జాతీయ స్థాయిలో ఉత్తమ కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి బంగారు పతకం పొందిన, ఫైనలియర్ బి. కాం విద్యార్థిని మరియు ఎన్. సీ. సీ క్యాడెట్ అయిన అక్షయను శాలువాతో సత్కరించి సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య జై కిషన్ ఓఝా మాట్లాడుతూ - మన స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ చొరవతోనే మూడు జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు కాలేజీ కి మంజూరు అయ్యి పూర్తి స్థాయిలో నడపబడుతున్నాయన్నారు. కళాశాల అభివృద్ధిలో స్థానిక నాయకులు గొప్ప చొరవతో పాలుపంచుకుంటున్నారని అన్నారు. మన రామగుండం మేయర్ మహంకాళి స్వామి ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు విజయ్ , 47 వ డివిజన్ కార్పొరేటర్ సాంబ మూర్తి , 59 వ డివిజన్ కార్పొరేటర్ తిరుపతి గౌడ్ , 2వ. డివిజన్ కార్పొరేటర్ వెంగళ బాపు , వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా జీ సుబ్బారావు , ఘనంగా నిర్వహించారు

7

హైదరాబాద్

శనివారం,
12 సెప్టెంబర్ 2026

PRGI NO: TGTEL/25/A5514

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక






## 'ఇరుముడి'లో అజయ్ ఘోష్ పాత్ర వెనుక అసలు కథ ఇదే..

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకుంది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాలోని భావోద్వేగ సన్నివేశాలు, నటీనటుల పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పటికే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు సమాచారం.ఈ విజయాన్ని పురస్కరించుకుని చిత్రబృందం సక్సెస్ వేడుక నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నటుడు అజయ్ ఘోష్ తన పాత్రకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. సినిమాలో ఆయన పోషించిన పాత్ర మొదట అనుకున్నది కాదని చెప్పడంతో ఈ విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'ఇరుముడి'లో ఎమ్మెల్యే పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఈ పాత్రను మొదట అజయ్ ఘోష్‌కు ఇవ్వాలని చిత్రబృందం భావించిందట. అయితే దర్శకుడు శివ నిర్వాణ, నిర్మాతలు, రవితేజతో జరిగిన చర్చల తర్వాత ఆయనకు మరో పాత్రను కేటాయించారు.దీనికి ప్రధాన కారణం అజయ్ ఘోష్ గతంలో చేసిన పాత్రలే అట. సాధారణంగా ఆయన తెరపై కనిపించే విధానం, గత చిత్రాల్లో చేసిన పాత్రలను బట్టి.. అజయ్ ఘోష్ ఎమ్మెల్యే పాత్రలో కనిపిస్తే ప్రేక్షకులు వెంటనే ఆయనే సినిమాలో ప్రతినాయకుడని ఊహించే అవకాశం ఉందని చిత్రబృందం భావించిందట. సినిమాలో ట్విస్టులు, కథనం కీలకంగా ఉండటంతో ప్రేక్షకులకు ముందుగానే విలన్ ఎవరో తెలిసిపోవడం చిత్రానికి మైనస్‌గా మారే అవకాశం ఉందని మేకర్స్ భావించారట. అందుకే ఎమ్మెల్యే పాత్రకు మరో నటుడిని ఎంపిక చేసి, అజయ్ ఘోష్‌కు భిన్నమైన పాత్రను ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.





## ఆత్మరక్షణలో భాగంగా..

'టాక్సిక్' సినిమా ఫలితం ఎలావున్నా.. ఆ సినిమాలోని కథానాయికల్లో ఒకరైన తారా సుతారియాకు మాత్రం యువత నుంచి మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం తార సుతారియా బాలీవుడ్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్తే.. ముంబైలో భారీగా వర్షం కురుస్తుండగా, త్వరగా కారులోకి వెళ్లేందుకు తారా ప్రయత్నిస్తున్న తరుణంలో ఓ ఫొటోగ్రాఫర్ ఆమెకు అతి చేరువగా వచ్చి ఫొటో తీయబోయాడట. దాంతో ముందు షాక్‌కి గురై, ఆ తర్వాత తేరుకున్న తారా.. అతన్నీ, అతని కెమెరాను కూడా దూరంగా నెట్టేవేసే ప్రయత్నం చేసింది. ఆ వీడియో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర లేపింది. సెలబ్రిటీల వ్యక్తిగత స్వేచ్ఛ -- ప్రైవసీకి సంబంధించిన పరిమితులపై పలువు తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా వ్యక్తపరిచారు. దీనిపై తారా సుతారియా మాట్లాడుతూ 'నన్ను సపోర్ట్ చేసిన వారందరికీ థాంక్స్. ఇది ఆత్మరక్షణలో భాగంగా చేసిన పని. ప్రతి దానికీ ఓ పరిధి ఉంటుంది.



## నాకు సంతృప్తిని, రెస్పెక్ట్‌ని ఇచ్చిన సినిమా 'ఇరుముడి'

'చెప్పలేనంత ఆనందాన్నిచ్చిన సినిమా 'ఇరుముడి'. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అందరూ హ్యాపీగా ఉన్నారు. నాకు చాలా సంతృప్తిని, రెస్పెక్ట్‌ని ఇచ్చిన సినిమా 'ఇరుముడి'. ఈ క్రెడిట్ అంతా దర్శకుడు శివ నిర్వాణదే. తనో పని రాక్షసుడు.. పర్‌ఫెక్షనిస్ట్. నటుడిగా నాకు ఇంతటి సంతృప్తినిచ్చిన సినిమా మరొకటి లేదు. అందరం ఎంజాయ్ చేస్తూ చేశాం. ఈ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు ' అని అగ్ర కథానాయకుడు రవితేజ అన్నారు.కొత్త సినిమాలు చూడండి

ఆయన కథానాయకుడిగా నటించిన డివోషనల్ థ్రిల్లర్ 'ఇరుముడి'. ప్రియ భవాని శంకర్, బేబీ నక్షత్ర, సాయికుమార్ కీలక పాత్రధారులు. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యర్నేని నిర్మించిన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఇరుముడి' బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో రవితేజ మాట్లాడారు. చిత్ర దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ 'ఇది ప్రేక్షకుడి విజయం. భరించలేనంత ఆనందాన్నిచ్చిన సినిమా 'ఇరుముడి'.ప్రపంచ పటాలు పరిశీలించండి ఇరవై రోజులుగా పరిశ్రమ నుంచి చాలామంది శ్రేయోభిలాషులు ఫోన్లు చేసి అభినందించారు. వారందరితో మాట్లాడించడానికే ఈ వేడుక. నిజాయితీగా పనిచేస్తే దేవుడే మంచి విజయం ఇస్తాడు. దానికి ఉదాహరణే 'ఇరుముడి'. ఇక నుంచి కూడా ఇంతే నిజాయితీగా పనిచేస్తా' అని ఆనందం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందంతోపాటు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, మలినేని గోపీచంద్, బుచ్చిబాబు సానా, టీజీ విశ్వప్రసాద్, సాహు గారపాటి, కోన వెంకట్, బీవీఎస్ రవి, చిత్ర పంపిణీదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో వస్తున్న వృషకర్మ

నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకుడు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలబోతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో నాగచైతన్య ట్రెజర్ హంటర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన మేకోవర్ సరికొత్తగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉందని, అత్యుత్తమ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, దర్శకత్వం: కార్తీక్ దండు.

## పీరియాడిక్ ట్రీట్‌కు సిద్ధం

'ది ప్యారడైజ్' చిత్రం నుంచి ఇటీవల విడుదలైన తెలంగాణ పాపులర్ జానపద గీతం 'ఏష నాగుల కట్టమీద' మ్యూజిక్ ఛార్ట్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఈ పాట సంచలనం సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. షూటింగ్ మొత్తం పూర్తి చేశామని, ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని వేగవంతం చేశామని మేకర్స్ తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని పొడవాటి జడలు, గడ్డంతో చేతిలో తుపాకీ పట్టుకొని రగ్గ్‌డ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన ఈ సినిమాలో జడల్ అనే పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఓవర్‌సీస్ బుకింగ్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాను పాన్ ఇండియా రేంజ్‌లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని మేకర్స్ పేర్కొన్నారు. రవిచందర్ సంగీతాన్నందిస్తున్నారు.





# నాగేపల్లి స్మశానవాటిక వద్ద ఐమ్యాక్స్ లైట్ ప్రారంభం

## రాత్రి వేళల్లో అంత్యక్రియల ఇబ్బందులకు చెక్

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11 రామగిరి, డెస్క్.**





రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని స్మశానవాటిక వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐమ్యాక్స్ లైట్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ కొండవీన దివ్య సుధాకర్ ఆధ్వర్యంలో ఈ లైట్‌ను ఏర్పాటు చేశారు. స్మశానవాటిక వద్ద సరైన వెలుతురు లేకపోవడంతో రాత్రి వేళల్లో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. నూతన లైట్ ఏర్పాటుతో రాత్రి వేళల్లో చీకటి సమస్య తొలగి, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నాగేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, మాజీ ఉప సర్పంచ్ వేముల కనుకయ్య, వార్డు సభ్యులు గోపాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఆరేపల్లి శ్రీను, కొండవీన ప్రభాకర్, పోలు హరీష్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ చెత్త వాహనంలో వినాయక విగ్రహాల తరలింపు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి :: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 11::**

జగిత్యాల కలెక్టరేట్ నుంచి మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.

మెట్పల్లికి తరలించాల్సిన మట్టి విగ్రహాలు. మున్సిపల్ చెత్త తరలించే వాహనంలో విగ్రహాల తరలింపు. ఘటనను గమనించిన బీజేపీ నాయకులు. కలెక్టరేట్‌లో బీజేపీ నాయకుల ధర్నా.

# 5వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం

## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11రామగుండం, డెస్క్:**




రామగుండంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బాలుర-1 పాఠశాలలో 5వ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు శుక్రవారం ఆత్మీయ స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి నూతన విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులను బహూకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోటివేషనల్ స్పీకర్ దేవీ లక్ష్మీనరసయ్య, టీఎంఆర్ఈఐఎస్ కౌన్సిలర్లు మహమ్మద్ ఇస్మాయిల్, ఆయేషా సిద్ధిఖీ, పాఠశాల ప్రిన్సిపాల్ డా. గుల్బం శ్రీధర్ పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలను అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో స్నేహభావం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నూతన విద్యార్థులు పాఠశాల వాతావరణానికి అలవాటు పడుతూ, విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

## భూ రికార్డుల నవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 11. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 11, 2026 జిల్లాలో భూ రికార్డుల నవీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జి.పి.ఓ., ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్‌లతో నెన్నెల మండలంలోని



చిన్న వెంకటాపూర్, పుప్పాలవానిపేట గ్రామాలలో భూ రికార్డుల నవీకరణకు సంబంధించి చేపడుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ల్యాండ్ రిజిస్టర్ పూర్తి చేయడం, కొరిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. భూ రికార్డుల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, భూ రికార్డుల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ.

## -సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: డాక్టర్ నరేందర్ రాథోడ్

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 11. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**



మంచిర్యాల: తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, రోగులకు రోజువారీగా అందిస్తున్న మందుల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. గడువు ముగియడానికి సమీపంలో ఉన్న మందులను ముందుగా వినియోగించాలని సూచించారు. ప్రయోగశాలలో అందిస్తున్న సేవలు, వైద్య పరీక్షలను పరిశీలించారు. పరీక్షల కోసం పంపించే నమూనాల వివరాలను రోజువారీగా నమోదు చేయాలని ఆదేశించారు. చికిత్స పొందుతున్న రోగులను పరిశీలించి అవసరమైన రక్త నమూనాలను సేకరించాలని, తక్షణ పరీక్షా పరికరాలతో అవసరమైన పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రసవ గదిని పరిశీలించారు. టీకాల నిల్వలు, శీతల గొలుసు వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ, పురపాలక సిబ్బంది సహకారంతో వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్ణీత సమయంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటాలని సూచించారు. స్థానిక మండల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో మధ్యస్థాయి ఆరోగ్య సేవా అధికారి ప్రసన్న, ఆరోగ్య కేంద్ర ప్రధాన ఆరోగ్య అధికారి జయమణి రాంబాయి, నర్సింగ్ అధికారులు, నర్సింగ్ సిబ్బంది, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు, ఆశా ఆరోగ్య కార్యకర్తలు, జిల్లా మాధ్యమ ప్రచార అధికారి బుక్క వెంకటేశ్వర్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి:

## భీమారం పిఎస్ లో ఫిర్యాదు చేసిన రెడ్డి సంఘం నాయకులు :




**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 11:**

రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు సంతోషం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని ఉద్దేశించి "రెడ్డిలకు నీతి, జాతి లేదు" అంటూ అత్యంత అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర విచారకరమని మండిపడ్డారు. సమాజంలో శాంతియుతంగా ఉండే రెడ్డి సమాజాన్ని చిన్నచూపు చూస్తూ ఇష్టారీతిన వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రెడ్డిలంతా ఏకమై ఉమ్మడిగా పోరాటం చేసి, రెడ్డిల బలం ఏమిటో తీన్మార్ మల్లన్నకు తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు చెరుకు సరోత్తం రెడ్డి, భీమారం మండల అధ్యక్షుడు ఒడేటి బలరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. సురేష్ రెడ్డి, మండల కోశాధికారి పెంద్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్ రెడ్డి, భీమారం గ్రామ అధ్యక్షుడు నరహరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోటు భాస్కర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నరహరి సంపత్ రెడ్డి, కొత్తపోటు రంజిత్ రెడ్డి, నాయకులు కంకణాల మధుసూదన్ రెడ్డి, కొత్తపోటు రాజేశ్వర్ రెడ్డి, పోటు నిశాంత్ రెడ్డి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# కొత్తపల్లిలో ఘనంగా పోలాల పండుగ వేడుకలు

## పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన వేడుకలు

**తాండూర్:అర్జున్ సమాచారం ప్రతినిధి సెప్టెంబర్ 11.**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ నేతకాని వాడలో పోలాల పండుగ వేడుకలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడలో పండుగ సందడి నెలకొంది. నేతకాని కులస్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పోలాల పండుగలో భాగంగా మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి వాటిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మట్టి ఎద్దుల ప్రతిమలకు సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. పూజల అనంతరం మహిళలు, పెద్దలు, యువత, చిన్నారులు కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పూజించిన మట్టి ఎద్దుల ప్రతిమలను అనంతరం చెరువులో నిమజ్జనం చేయడం పోలాల పండుగలో ప్రధానమైన సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా గ్రామస్థులు సంప్రదాయాలను పాటిస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతుల జీవనంలో ఎద్దుల పాత్రను గుర్తుచేసే ఈ పండుగ, పశువుల పట్ల మనిషికి ఉన్న అనుబంధం, గౌరవాన్ని చాటిచెబుతుంది. వ్యవసాయ జీవనంతో ముడిపడిన పల్లె సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను తరతరాలకు అందించే వారసత్వ వేడుకగా పోలాల పండుగ నిలుస్తోంది. పూర్వీకుల నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కొత్తపల్లి నేతకాని వాడ ప్రజలు ప్రతిఏటా పోలాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. పల్లె సంస్కృతిని కాపాడుతూ, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలనే సందేశాన్ని ఈ వేడుక చాటిచెప్పింది.



# అడవుల సంరక్షణలో అటవీ అధికారుల పాత్ర కీలకమైనది

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.





**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 11. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 11, 2026:అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గాంధారి వనం ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అడవి అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి హాజరై అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం అటవీ ప్రాంతంపై పడుతుందని, ఈ క్రమంలో అడవులు, పర్యావరణాన్ని కాపాడడంలో అటవీశాఖ అధికారులు విశిష్ట కృషి చేస్తారని తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కులను కాపాడుతూనే అటవీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అడవులను రక్షించడం ద్వారా భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం జరుగుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా అటవీ అధికారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అటవీశాఖ అధికారులు, సిబ్బంది సైతం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జిల్లా కలెక్టర్ ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ అకౌంట్లతో అసెంబ్లీని తప్పుదోవ పట్టించిన సీఎంపై చర్యలు తీసుకోవాలి:

## -కోటపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్ కుమార్

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 11. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**



మంచిర్యాల జిల్లా:కోటపల్లి:సోషల్ మీడియాలో నకిలీ ఖాతాలను సృష్టించి, నిండు అసెంబ్లీ వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించిన ముఖ్యమంత్రిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కోటపల్లి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. సోషల్ మీడియాను ఆసరాగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీతో పాటు కేసీఆర్ గారిపై సీఎం అత్యంత నీచమైన రీతిలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. శాసనసభ సాక్షిగా సీఎంవో ద్వారానే తప్పుడు ట్విట్టర్ అకౌంట్లను క్రియేట్ చేయించి, వాటి ద్వారా తప్పుడు పోస్టులు పెట్టించి మరీ అసెంబ్లీలో ప్రదర్శించి ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని వ్యాఖ్యానించారు. సీఎం నకిలీ ఖాతాలకు గాడ్ ఫాదర్‌గా, అసత్య ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిపోయారని ఎద్దేవా చేశారు. దళితులపై సీఎం కుట్రపూరితంగా మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఆయనకు నిజంగా దళితులపై ప్రేమే ఉంటే తన సీఎం పదవిని గడ్డం ప్రసాద్ గారికి ఇచ్చి, ఆయన స్పీకర్ పదవిలో కూర్చోవాలని సవాల్ విసిరారు. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం రూ.12 లక్షల దళిత బంధును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1952లోనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని ఓడించి అవమానించిన కాంగ్రెస్ పార్టీకి దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.